నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

ములుగు

జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం 3 నవంబర్ 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు : 12
FRIDAY, NOVEMBER 3, 2023 | | PAGES




భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి ఎల్‌బీనగర్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## అభివృద్ధిని చూసి గెలిపించండి

కాంగ్రెసోళ్ల చౌకబారు మాటలు నమ్మొద్దు

- సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే
- రూ.100కోట్లతో పట్టణంలో డ్రైనేజీలు నిర్మిస్తా
- జాబ్ మేళాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా
- భూపాలపల్లిలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేయిస్తా
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి మున్సిపాలిటీ, రేగొండ మండలాల్లో ప్రచారం

12



ఏటూరునాగారం మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి ప్రచారానికి తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు




# కారు.. ప్రచార జోరు

### జనంతో మమేకవుతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

ఊరూరా ప్రచారంలో కారు దూసుకుపోతోంది. ములుగు, భూపాలపల్లి, భద్రాచలం, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పక్కా వ్యూహంతో ముందుకెళ్తున్నది. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎక్కడికక్కడ జనంతో మమేకమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ తమను గెలిపించాలని కోరుతున్నారు. ఆయా నియోజకవర్గాల్లో వివిధ పార్టీల కార్యకర్తలు గులాబీ గూటికి చేరడంతో మరింత బలం పెరిగింది. దీంతో బీఆర్ఎస్‌లో ఉరిమే ఉత్సాహం నెలకొంది. గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని ఎల్‌బీనగర్, రెడ్డి కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి ఏటూరునాగారం మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీలు, ముమ్మర ప్రచారం నిర్వహించారు. వెంకటాపురం (నూగూరు) మండలంలోని పలు గ్రామాల్లో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ప్రచారం చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

- ములుగు, భూపాలపల్లి, భద్రాచలం, మంథని నియోజకవర్గాల్లో ప్రభుత్వం పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- పక్కా ప్రణాళికతో గులాబీ అభ్యర్థులు ముందుకు..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలు

- లోపలి పేజీల్లో

## కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- కరెంటు కోతలు, స్కాంలు, భూకబ్జాలకు కేరాఫ్ హస్తం పార్టీ
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- ఒక్కసారి ఓటు వేసి ఆదరించండి.. మీ బిడ్డగా అందరికి అందుబాటులో ఉంటా.. ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- ఏటూరునాగారం మండలంలో ప్రచారం

12



రొయ్యూరులో బతుకమ్మలతో నాగజ్యోతికి స్వాగతంపలుకుతున్న గ్రామ మహిళలు

## సంక్షేమంలో సముచిత న్యాయం

- ములుగులో నాగజ్యోతి గెలుపు ఖాయం
- కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

12



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో సాంబారి సమ్మారావు

## ఓర్వలేకే నాపై అసత్య ప్రచారం

- నా హయాంలోనే మంథని నియోజకవర్గ అభివృద్ధి
- మళ్లీ గెలిపిస్తే మరింత ప్రగతి
- కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మొద్దు
- ఒక్క అవకాశం ఇవ్వండి.. ఐదేళ్లు సేవకుడిగా ఉంటా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

3



మంథని పట్టణంలోని సీఆర్‌కే అపార్ట్‌మెంట్‌లో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న పుట్ట మధూకర్